నవ కృష్ణ లీలలు

1

ఈరాత్రే లక్ష్మి పెళ్లి. శాలి పెళ్లి! బ్రహ్మాండంగా లైట్స్ అరేంజ్ చేస్తున్నాడు సన్యాసిరావు. హడావిడిగా తిరుగుతూ పనివాళ్ళకు పనులు పురమాయిస్తున్నాడు. బంధువులు చాలామంది అప్పటికే వచ్చేశారు. టిఫిన్, కాఫీ సేవించి పేపర్ చదవడంలో నిమగ్నులయ్యారు కొందరు పెద్దలు. పందిట్లోని స్తంభాలచుట్టూ తిరుగుతూ ఆడుకొంటున్నారు పిల్లలు. బాజా, భజంత్రీ "వాయింపు"గాళ్లు ఏదో సినిమా పాటను యింపుగా వాయిస్తున్నారు.

"యువకులకు ఈ "పెళ్లిళ్లు" (పెళ్లి + ఇళ్లు) వారి జీవితంలో క్రాస్‌రోడ్స్ లాంటివి. దూరబంధువులు, స్నేహితులు ఎంతమందో వస్తారు. క్షణంలో "దగ్గర" వారవుతారు. తిరిగి "దూరం"గానే వెళ్లిపోతూవుంటారు. కొన్నాళ్ళవరకు కలలకాంతిలోకంలో వారు "సిల్హౌట్ బొమ్మల్లా" మెదులుతూ, విస్మృతి తెరల వెనుక విలీనమవుతూవుంటారు......' ఆలోచనలో పడిన సన్యాసిరావును అలా వొదిలివేద్దాం కాస్సేపు.

సన్యాసిరావునుగూర్చి చిన్న బయాగ్రఫికల్ నోట్,—

'స్వహస్త కథారచయిత' నంటాడు సన్యాసిరావు. [కాపీకొట్టేవారంతా సన్యాసులని, తనొక్కడే స్వంతంగా ఆలోచించి కథలువ్రాసే నిసలైన సన్యాసిరావునంటాడు. పోనీ! ఒప్పుకొందాం.] ఉత్తి ఊహాజీవి అతడు. ఒక కవిరాజు 'శశికళ'ని, మరొక కవిసామ్రాట్ 'కిన్నెరసాని'ని సృష్టించుకొన్నప్పుడు తనేనా సృష్టించలేనివాడు? ఒక "దివ్యకథాసుందరి" అతనికీ వుంది. ఆమెను వర్ణనా సౌరభంతోనూ, భావనా కుసుమాలతోనూ అలంకరిస్తాడు. ఈ విధంగా అతని జీవితం 'సారంగ్'లా గడచిపోతోవుంది.

ఆలోచనల్లో పడిన సన్యాసిరావు తేరుకొని చుట్టూచూశాడొకసారి. వెలుతురు పోయి చీకట్లు క్రమ్ముకొస్తున్నాయి. లోపలికిపోయి మెయిన్ నొక్కాడు. పందిరంతా ఒక్కసారి స్వర్గంలా దేదీప్యమానంగా వెలిగింది. కాని ఆ లైట్లన్నిటినీ కాలదన్నే ధవళిమతో ఒక అప్సరస, ఒక 'శశికళాదేవి' ప్రత్యక్షమైంది పందిట్లో. సన్యాసిరావు కొద్దిక్షణాలు మూర్ఛపోయాడు. ఆమె చిరునవ్వుల అమృతవర్షానికి తేరుకొని మళ్ళీ ఆమెవంక చూశాడు. ఈమె తప్పకుండా ఏ కావ్యసుందరో అయివుంటుంది. దారితప్పి ఇలా వచ్చింది. ఆహా! ఏమి సౌందర్యం! విశ్వసౌందర్యానికి నిర్వచనంలా ఘనీభవించి నిలచిన ఈమెను పలుకరిస్తే కలలా కరిగి మాయమై పోతుందనే భయంతో సన్యాసిరావు ఆమెను పలుకరించలేదు. (పలకరించే ధైర్యం ఏదీ?) చూడ్డానికి చాలా ఎడ్యుకేటెడ్ లేడీలా కనిపిస్తోంది. ఆమెను ఎలా సంబోధించాలో అతనికి అర్థంకాలేదు.

"ఏమండీ" అంది ఆ సముజ్వల సౌందర్యరాశి.

ఎక్కడో కొన్నివేల కోయిలలు కూసినట్లయిందతనికి. హృదయాన్ని తేనెలో ముంచినట్లైంది. 'ఎందుకన్నట్లు' ఆమెవైపు చూశాడు.

"లక్ష్మి ఎక్కడవుందో కాస్త చూపిస్తారా?" అంది తిరిగి ఆమె. ఓహో ఈమె లక్ష్మి స్నేహితురాలై వుంటుంది. తనకి ఒక కాలేజీ ఫ్రెండ్ వుందని, చాలామంచిదని, ఎవరితోనైనా సరే హృదయమిచ్చి (అదే తనకు కావలిసింది) మాట్లాడుతుందని, ఈమె ఈ పెళ్ళికి తప్పకుండా వస్తుందని లక్ష్మి నిన్నటివరకూ చెప్తూనే వుంది. ఆ సంగతే మర్చిపోయినందుకు తన్ను తాను కసి తీరా తిట్టుకొన్నాడు.

"తప్పకుండా, రండి లోపలికి" అని ఆమెను ఆహ్వానించాడు. ఈ ఊర్వశి తన వశమైతే...ఒక భావం మనసులో ఊరింది. హృదయం పురివిప్పింది. జీవిత 'మెయిన్‌రోడ్'మీద ఆశా'స్ట్రీట్ లైట్లు' వెలిగాయి.

కొప్పర్తి యజ్ఞన్న, సత్యేంద్ర

దూరంగా లక్ష్మి ఆమెనుచూచి పరుగెత్తుకొని వచ్చింది.

"హల్లో! రాధా! వచ్చావా, నాకు తెలుసు నీవుతప్పకుండా వస్తావని! ఇలా కూర్చో! ఏవిటి విశేషాలు?"...అంటూ కబుర్లలో పడిపోయారు వాళ్ళు.

రాధ! అబ్బ! ఎంతచక్కటి పేరు. పేరుకు తగ్గ అందం. ఆమె రాధఅయితే తను సన్యాసి...సన్యాసి రావేమిటి? ఆపేరు పెట్టిన తల్లితండ్రులను తలచుకొని ఒకక్షణం దుఃఖించాడు. తనపేరు 'కృష్ణ' అని మార్చుకొంటే రైట్...బావుంది. ఈసారి ఆమె తనపేరడిగితే అదేచెప్పాలి. ఆమె తిరిగి తనతో మాట్లాడుతుందా! ఆ అదృష్టం తనకువుందా అని అనుకొన్నాడు సన్యాసి...కాదు...కృష్ణ. కొంచెం స్మృతికలగగానే తను ఆడవాళ్ళమధ్య వున్నట్లు గ్రహించి, సిగ్గుపడి, ఇంకా అక్కడేవుంటే తను 'సార్థకనామధేయు'డవుతాడని భయపడి మెల్లగా బాధగా అక్కడినుండి వసారాలోకి వచ్చి కూలబడ్డాడు. పందిట్లో లైట్లు వెల వెల బోతున్నాయి. ముహూర్తం ఇక రెండు గంటలే వుంది. ఆమె ఒకరోజు ముందు వచ్చివుంటే ఎంత బావుండేది! ఆమెతో ఎలాగో కొంచెం 'గట్టి' పరిచయంచేసుకొని తన కథలు (అచ్చుఅయినవేలెండి) ఆమెకి చూపించి వుండేవాడు. ఏమంటే పనివుందని ఆమె ఇప్పుడు వచ్చింది. అతనిబాధకి అంతే లేదు.

"ఒరేయ్ నువ్వు పెద్దవాడివా? ఇసుక రేణువు పెద్దదా"

"ఏడ్చినట్టుంది ప్రశ్న. చెట్టంత మనిషిని..."

"చవటా ఇసుక రేణువు వయస్సులో నీ వయస్సు ఎన్నో వంతురా?"

—రాజులపూడి నరసింహారావు,
నర్సాపురం.

2

సన్యాసిరావు కోరి 'కల'లో ఒకటి (ఆమెతో మళ్ళీ మాట్లాడడం) సఫలమైంది. ఆమె వసారాలోకి వచ్చింది. అతడు కుర్చీలోనుంచి లేచి నిలబడ్డాడు. ఒకసారి పత్రికని ఇవ్వమని అడిగింది. వెంటనే ఇచ్చేశాడు రావు. ఇదే మంచి అవకాశం, మళ్లీ రాదని అనుకున్నాడు. ఆమెతో ఎలా సంభాషణ ప్రారంభించాలో తెలియక, తెలిసినా ఆమె పేరే అడిగాడు. ఆమె జవాబు చెప్పింది. తన పేరు అడిగింది. వెంటనే 'కృష్ణ' అని చెప్పేశాడు. ఆమె కిల కిలా నవ్వింది.

అతనివళ్లు పులకరించింది ఆనందాతిరేకంలో. పేరులు కలిశాయని ఆమె నవ్వివుంటుందని ఆ మాత్రం గ్రహించలేడా కథారచయిత!

"ఏమండీ! మీకు కథలంటే యిష్టమేనా?" అన్నాడు ఆమెను 'ఫీల్డ్'లోకి లాగాలని.

"ఊఁ" అంది పత్రికలోంచి అతనివంక చూస్తూ. "మీ కెవరైనా అభిమానరచయిత వుంటూ ఒకడు...అంటే ఎవరి రచనలైనా మిమ్మల్ని బాగా ఆకర్షించాయా?" అన్నాడు రావు.

"ఊఁ" అంది ఆమె. 'ఏవిటీ షార్ట్‌హేండ్ భాష' అనుకొన్నాడు రావు. "ఎవరో ఆ అదృష్టవంతుడు?" అన్నాడు రావు.

"సన్యాసిరావు కథలు అంటే నాకు చాలా యిష్టమండీ" అంది. ఆ కోమల కంఠం. పాపం! సన్యాసిరావుకి ఆ క్షణంలో గుండె, ఊపిరితిత్తులూ ఆగిపోయాయి. మనస్సు 'స్ప్రింగ్'లా గిర, గిరా తిరిగిపోతూవుంది. తన రమ్య హర్మ్యాలకు ఆమె మాటలు భూకంపంలా పనిచేసాయి. 'ఛీ! ఎందుకీ బ్రతుకు' అని వల, వలా ఏడ్చాడు

పెప్స్
లోక ప్రసిద్ధమైన
గొంతు
మరియు
గుండె
బిళ్లలతో
రొమ్ము పడిశెము
త్వరితంగా నివారించ బడినది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, ఆయాసలు, గొంతు మరియు గుండె బిళ్ళలైన పెప్సులో త్వరితంగా నివారణ యగును. పెప్సును చప్పరించి, నొప్పిని నివారించి క్రిములను నిర్మూలించే చర్యను జరుపునట్టి... అందరికమనకర ఆవిరులను ఆస్వాదించండి.

పెప్స్
గొంతు మరియు
గుండె బిళ్లలు
మందుల వ్యాపారు అందరి వద్దనూ దొరకును
ఇ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-56-TEL
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ.
8గ, సైనప్ప నాయక్ వీధి, మద్రాసు-8

నారసింహ లేహ్యం
బంగారుతో చేరినది. మేహము. ఏళ్ళ . నవ్వుత్తువ నగ్గెతా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు. సీసా రు. 8-8-0. పోస్టేజి రు.1-1-0
సి. పి. వి. అండ్ కంపెనీ ఆయుర్వేద వసూజం,
పెరిటేపి (PO) బెల్లారిజిల్లా

RATNAM'SN-OIL
అంగసరములు బలహీనత చెంది, చిన్నదినబో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగ్లీషులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904
మలక్‌పేటబిల్డింగ్స్, ఆజంపురా గా ద్ద వద్ద, హైద్రాబాద్ 24 ఎ. పి.

నవకృష్ణలీలలు

లోపల్లోపల. ఆమె మాటల్తో మళ్లీ తేరుకొన్నాడు.

"మీకు వచ్చునా అతనికథలు?" అంది ఆమె.

"ఎందుకు..." యిక మాట్లాడలేక అక్కడ్నుండి వెళ్లిపోయాడు.

పెళ్ళి అయిపోయింది. ప్రొద్దున్నే రాధ వెళ్ళిపోయింది. రావు దిగులుగా మంచం మీదనుండి లేవలేక పీడకలలతో మూలుగుతున్నాడు. రాలిపోయిన నక్షత్రాన్ని పైకిచేర్చడం అసంభవం. అబద్ధమాడేశాడు. యిక ఆమెకు నిజంచెప్పి నమ్మించలేడు. ఆమెను ఇక చూడలేక తనగదిలోనే వుండిపోయాడు రావు.

* * *

3

సన్యాసిరావు పెళ్లిచూపులకు వస్తున్నాడని మురిసిపోయింది రాధ. తనొక కథా రచయిత భార్య కాబోతున్నాననే గర్వం ఆమెకు కలిగింది. కాని ఎంత చెప్పివేద్దామన్నా మనోఫలకంమీద ఆ 'కృష్ణ రూపం' చెరిగిపోవుటలేదు. అతనిఅందం, మాటకారితనం ఆమెని మరిపించి మురిపింపజేసాయి ఆనాడు 'పెళ్లిలో' ఆ మధుర స్మృతిని ఎలా మరవడం? 'ఒకవేళ అతనిని ప్రేమిస్తున్నానా!' అనే సందేహం కూడా కలిగింది రాధకు. కాని తప్పదు, అతన్ని మరిచిపోవాలి. ఎటూ నిర్ధారణ చేసుకోలేక ఆమె హృదయం నిస్సహాయంతో ఘోషించింది. రోజులు జరిగాయి. పెండ్లికొడుకు, తండ్రి రానేవచ్చారు. రాధవచ్చి పెళ్లికొడుకుముందు తలవంచుకొని కూర్చొంది. అతన్ని చూసి...ఒకవేళ అతను అందగాడు కాకపోతే తను ఎంతనిరాశ పొందాలో! అందంగా కథలు అల్లే ఈ రచయితలు అందంగా (సాధారణంగా) వుండరని ఆమె పిచ్చినమ్మకం. ఆమె అతనిని చూడలేదు. చూపులవగానే పెండ్లికొడుకు పాడమన్నాడు. రాధ ఆశ్చర్యపోయింది. ఆగొంతు ఎక్కడో విన్నట్లుగుర్తు. హృదయం ఎంత అరుస్తున్నా చూడాలనే కోరికని బలవంతంగా అణగద్రొక్కింది.

పెళ్లివారు వెళ్ళినారు. తరువాత ఒక వారానికి వారిదగ్గరనుండి ఉత్తరం వచ్చింది. పెళ్లికూతురు నచ్చిందని, పెళ్ళికి ముహూర్తం నిశ్చయము చేస్తున్నారని. ఒకవైపు కథారచయిత భార్య కాబోతున్నాననే 'ఆనందం', మరొకవైపు తనమనస్సులోని 'అతనికి' దూరమవుతున్నాననే అనే వేదనా—ఆమె విజయవంతంగా 'ఆనందం' చేపే నడచింది.

4

పెళ్లయిన తరువాత శోభనంగదిలో... రాధ పట్టుపరుపుమీద తలవంచుకొని కూర్చొంది. ఎంత సేపటికీ ఆమె తల యెత్తటంలేదు. పోయిన స్వర్గం తిరిగి లభించిందనే సంతోషంలో తేలిపోతున్నాడు 'కృష్ణ'. (రావు పేరును మనమూ వదిలివేద్దాం). జరిగిన దంతా అతనికి ఒక కథలా, తీయని కలలా మనోనేత్రానికి కనిపిస్తోంది. ఆనాటి ఆ రాధ ఎవరో? ఈనాటి ఈ రాధ తన ఆరాధనా దేవత. ఒకనాటి ఊహాసుందరి యిప్పుడు కళ్లెదుట దివ్యకాంతులతో ప్రత్యక్షమయింది. అమృతం నిండిన ఆ బంగారు కలశాలు తనవి, రాగరంజితమైన ఆ గులాబీ పెదవులు తనవి, అనే ధైర్యంతో ఆమె దగ్గరగా వెళ్ళాడు. ఆమె ఉలిక్కిపడింది – ఆమె ఆలోచనల గొలుసు తెగినట్టుంది.

"రాధా!" అన్నాడు మృదువుగా, నీలిమేఘాలవంటి ఆమె కురులు సవరిస్తూ. ఆమె హృదయం మంచులా కరిగిపోతూ వుంది. ఆమె ముఖము చేతో పైకి ఎత్తాడు. ఆమె కన్నులు మూసుకొనే వుంది.

"ఏం! నావైపు చూడకూడదా?" అన్నాడు కృష్ణ ఎక్కడో మూగాలలోకి చూస్తూ.

మెల్లగా, బరువుగా కన్ను తెరిచింది రాధ. ఆశ్చర్యార్థకంగా పెట్టిన ఆ ముఖమును చూచి తెల్లబోయాడు కృష్ణ. ఆనందంతో ఉక్కిరిబిక్కిరై పోయిన రాధ కొన్ని క్షణాలు మాట్లాడలేకపోయింది. తరువాత అతని కౌగిలిలోకి వాలిపోయింది.

* * *

"కథ ఎలావుంది?"

"కథా!"

"అవును, మన జీవితం కథలా లేదూ! వాస్తవిక సంఘటనలతో కూడిన ఒక అద్భుత కథ అది. ఒక మధుర స్వప్నం. ఈ కథకి కథానాయకురాలు నువ్వు. కథానాయకుడు నీ కృష్ణ."

"మరి రచయిత ఎవరూ?"

"నేనే!"

"అంటే, కృష్ణా లేక....." ఆమెకి అడ్డువస్తూ,

"సన్యాసి రావనే పేరు నేను యిక పెట్టుకోను. యివాళనుండి నేను కృష్ణ, నీవు రాధ. వింటావు?" ★